మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 15.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+16/12 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16 +16/12 + 32 Pages Sunday Supplement | సంపుటి (Volume): 13 ǁ సంచిక (Issue): 111 ǁ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

శరన్నవరాత్రులు ప్రారంభం

ఆదివారం, సూర్యోదయం: 6-09, సూర్యాస్తమయం: 5-55. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి రాత్రి 12-33. నక్షత్రం: చిత్త సాయంత్రం 6-12 వరకు. వర్జ్యం: రాత్రి 12-08 నుంచి రాత్రి 1-50 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-25 నుంచి సాయంత్రం 5-53 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-19 నుంచి సాయంత్రం 5-06 వరకు. అమృతకాలం: ఉదయం 11-19 నుంచి పగలు 1-02 వరకు. శారదా నవరాత్రుల ప్రారంభం, కళశ స్థాపన.



జయ జయహే భారత్

ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై చరిత్రాత్మక విజయం

దాయాదిపై 8వ సారి గెలుపు

బుమ్రా, రోహిత్ విజృంభణ

191 పరుగులకే కుప్పకూలిన పాక్

› 12






శనివారం హైదరాబాద్‌లోని పొన్నాల లక్ష్మయ్య ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

# పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లోకి

## నేడు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సమావేశం

16న పార్టీలో చేరే అవకాశం.. పొన్నాలను కలిసిన కేటీఆర్

బీఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించిన వర్కింగ్ ప్రెసిడెంట్

పొన్నాల లక్ష్మయ్యపై రేవంత్ వ్యాఖ్యలు అహంకారపూరితం

రేవంత్‌రెడ్డి పార్టీలు మారలేదా?.. పొన్నాల మారితే తప్పేంది?

కాంగ్రెస్ నేతలపై తీవ్రస్థాయిలో మంత్రి కేటీఆర్ ధ్వజం

హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీకి 40 ఏండ్లుగా సేవ చేసిన పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యను ఆ పార్టీ దారుణంగా అవమానించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విమర్శించారు. సీనియర్ నేత అయిన పొన్నాల లక్ష్మయ్య వయసుకైనా గౌరవం ఇవ్వకుండా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దారుణంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తండ్రి వయస్సున్న వ్యక్తి గురించి నోటికొచ్చినట్టు మాట్లాడొచ్చా? అని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లోని పొన్నాల లక్ష్మయ్య ఇంటికి వెళ్లిన కేటీఆర్ మర్యాద పూర్వకంగా కలిసి బీఆర్ఎస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఇద్దరు నేతలు ఇష్టాగోష్టిగా ముచ్చటించుకున్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పొన్నాల లక్ష్మయ్య స్థాయికి, అనుభవానికి బీఆర్ఎస్‌లో తగిన గౌరవం ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, మాజీ పీసీసీ అధ్యక్షుడు డీ శ్రీనివాస్ లాంటి వాళ్లకు బీఆర్ఎస్ సముచిత స్థానం కల్పించి గౌరవించిందని గుర్తుచేశారు. తెలంగాణలో బీసీ సామాజికవర్గానికి › IVవ పేజీలో

60 ఏండ్ల ద్రోహ చరిత 3

## తొలి ఉద్యమంపై కాంగ్రెస్ ఉక్కుపాదం

తీవ్రంగా అణచివేసిన ఇందిరాగాంధీ

దాదాపు రెండు దశాబ్దాలు తెలంగాణతో ఆటలు

ఉద్యమం వచ్చిన ప్రతిసారి అణచివేత కుట్రలు

తెలంగాణ ప్రజల ఆశలు అడియాశలు

ఉద్యమం ఎగసినా ఊడిగం మానని కాంగ్రెస్ నాయకులు › 10



## ప్రేమ విఫలం వల్లే ప్రవళిక ఆత్మహత్య

ప్రియుడికి మరొకరితో నిశ్చితార్థం

మనస్తాపంతోనే బలవన్మరణం

ఇప్పటివరకు ఏ గ్రూప్స్ రాయలే

15 రోజుల క్రితమే హైదరాబాద్‌కు

పరారీలో ప్రియుడు.. అరెస్టు చేస్తాం

నిరసనకారులను రెచ్చగొట్టిన వారందరిపైనా కేసులు పెడతాం

హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్‌రావు › IV

## బీఆర్ఎస్‌లోకి టీఎన్జీవో అధ్యక్షుడు మామిళ్ల

వీఆర్ఎస్‌కు రాజేందర్ దరఖాస్తు

ఒకట్రెండు రోజుల్లో సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిక › 3

## కాంగ్రెస్ చేతిలో.. 5 గ్యారెంటీలు ఖతం!

150 రోజుల్లో కర్ణాటకను ఆగమాగం చేసిన హస్తం

ఐదు నెలలైనా అమలుకు నోచుకోని ఐదు హామీలు

సాగుకు విద్యుత్తు కట్.. అన్నదాతల బలవన్మరణాలు › 5
















